ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు

- నియమావళిపై నిఘా
- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు విధులు
- జిల్లా స్థాయి అధికారులకు కీలక బాధ్యతలు
- ప్రతి నియోజకవర్గంలో మూడేసి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీంలు
- సహాయ వ్యయ పరిశీలకుల నియామకం
- నియోజకవర్గానికో వీడియో వ్యూయింగ్ బృందం
- ఎనుమాముల మార్కెట్ గోదాముల్లో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు ప్రారంభం

వరంగల్, అక్టోబర్ 12(నమస్తేతెలంగాణ) : ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. డిసెంబర్ 3న జిల్లాలోని వర్ధన్నపేట, వరంగల్‌తూర్పు, నర్సంపేట నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎనుమాముల మార్కెట్ గోదాముల్లో నిర్వహించేందుకు కలెక్టర్ ప్రావీణ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపునకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని, ఈవీఎంల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, స్ట్రాంగ్ రూంల ఎంపిక, కౌంటింగ్‌కు అవసరమయ్యే గదులు, వసతులు, బారికేడ్ల ఏర్పాటుపై అధికారులకు సూచనలు చేశారు.

అధికారులకు ఎన్నికల విధులు..

వివిధ ప్రభుత్వ శాఖల్లోని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య ఎన్నికల విధులు కేటాయిస్తున్నారు. ఇప్పటికే పలువురికి బాధ్యతలు అప్పగించారు. కంట్రోల్ రూంలో షిఫ్టు పద్ధతిలో విధుల నిర్వహణకు ఇప్పటికే అధికారులు, ఉద్యోగుల నియామకం పూర్తయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు నమోదు చేసిన కేసులను పరిశీలించేందుకు ముగ్గురు అధికారులతో ఒక కమిటీ నియమించారు. ప్రధానంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు స్వాధీనం చేసుకున్న డబ్బుపై సమగ్ర విచారణ జరిపి రాజకీయ ప్రమేయం లేదని తేలితే వెంటనే నగదు విడుదలకు ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. తాజాగా పలువురు అధికారులు, ఉద్యోగులను నోడల్ అధికారులు, కోఆర్డినేషన్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీటీవో అఫ్రీన్ సిద్దిఖి పోలింగ్ వెహికిల్స్, డీఆర్‌డీఏ ఏపీడీ సాయిచరణ్ బ్యాలెట్ పేపర్, పోస్టు బ్యాలెట్, ఈటీబీపీఎస్, వరంగల్ ఆర్డీవో ఎం వాసుచంద్ర పోలింగ్ పర్సనల్ డేటా, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి బాలకృష్ణ ఎన్నికల సంబంధిత అధికారుల శిక్షణ, జడ్పీ సీఈవో రాంరెడ్డి పోలింగ్ పర్సనల్ వెల్ఫేర్ నోడల్ అధికారులుగా నియమితులయ్యారు. ఎన్నికల పరిశీలకుల విజిట్స్, వసతులకూ జడ్పీ సీఈవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ఎన్ఐసీ డీఐవో అప్పిరెడ్డి కమ్యూనికేషన్ ప్లాన్, ఈడీఎం రాజ్‌కుమార్ వెబ్‌కాస్టింగ్, ఐటీ, కంప్యూటరైజేషన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేశ్ ప్రొక్యూర్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎలక్షన్ మెటీరియల్, అదనపు డీఆర్‌డీవో శ్రీనివాస్ పీడబ్ల్యూడీలు, సీనియర్ సిటిజన్స్ రిక్వైర్‌మెంట్, డీఆర్‌డీవో ఎం సంపత్‌రావు స్పెషల్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్ల నోడల్ అధికారిగా నియమితులయ్యారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నర్సింహమూర్తి, బీసీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి పుష్పలత, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, సహకార శాఖ జిల్లా అధికారి సంజీవరెడ్డి, ఎస్సీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, డీబీసీడీవో పుష్పలత, డీపీఆర్‌వో అయ్యుబ్ అలీ, ఆర్డీవో వాసుచంద్ర నోడల్ అధికారులుగా ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సాహితీమిత్ర, అడిషనల్ డీఆర్‌డీవో ఎన్ వసుమతి, కో ఆర్డినేషన్ అధికారులుగా వ్యవహరిస్తారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు..

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి నియోజకవర్గానికి మూడేసి ఫ్లయింగ్ స్క్వాడ్, మూడేసి స్టాటిక్ సర్వేలైన్స్ టీములు ఏర్పడ్డాయి. వర్ధన్నపేటలో 4, వరంగల్ తూర్పులో 2, నర్సంపేటలో 2 వీడియో సర్వేలైన్స్ టీంలు, ప్రతి నియోజకవర్గానికి ఒక వీడియో వ్యూయింగ్ టీంను ఏర్పాటు చేశారు. వీటికి తోడు ప్రతి నియోజకవర్గానికి ఒక అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ టీం(సహాయ వ్యయ పరిశీలకుల బృందం), ఒక్కో అకౌంటింగ్ టీంను ఏర్పాటు చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు విడుదల చేశారు. విధులు నిర్వర్తించేందుకు సహాయ వ్యయ పరిశీలకుల(ఏఈవో)ను కూడా నియమించారు. నర్సంపేటకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, వరంగల్ తూర్పునకు అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మానస, వర్ధన్నపేటకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగనారాయణ ఏఈవోగా నియమితులయ్యారు. అకౌంటింగ్ టీంలలో నర్సంపేటకు జూనియర్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, వరంగల్ తూర్పునకు సీనియర్ ఇన్‌స్పెక్టర్ జ్యోతి, వర్ధన్నపేటకు జూనియర్ ఇన్‌స్పెక్టర్ సాయిరాం టీం లీడర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. వీరితో పాటు ప్రతి నియోజకవర్గంలోని అకౌంటింగ్ టీంలో ఒకరు సభ్యుడిగా నియమితులయ్యారు. వీడియో వ్యూయింగ్ టీంలలో నర్సంపేట టీం లీడర్‌గా ఏఈవో శ్యాం, సభ్యులుగా నవీన్, ఎన్ సంతోష్, వరంగల్ తూర్పు టీం లీడర్‌గా టౌన్ ప్లానిగ్ సూపర్‌వైజర్ సుమన, సభ్యులుగా సుజాత, అరుణ, వర్ధన్నపేట టీం లీడర్‌గా సీనియర్ అసిస్టెంట్ గోక శ్రావణ్‌కుమార్, సభ్యులుగా బాలరాజు, గిర్ర శంకర్ నియమితులయ్యారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో మహిళ మృతదేహం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 12 : వరంగల్ సెకండ్ డాక్టర్స్ కాలనీ బ్రిడ్జి వద్ద గల ఎస్సారెస్పీ కెనాల్‌లో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గురువారం లభ్యమైంది. మృతురాలు దాదాపు 26 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటుందని, చామన ఛాయ రంగుతో ఉండి పంజాబీ డ్రెస్, రెడ్ కలర్ పాయింట్, బ్లాక్ కలర్ టాప్ ధరించి ఉందని మట్టెవాడ పోలీసులు తెలిపారు. ఈ మృతదేహాన్ని గుర్తించినవారు ఎస్సై మట్టెవాడ సెల్ నంబర్ 8712685090, 8712685005 సమాచారం అందించాలని కోరారు.

గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ

వెంకటాపురం (నూగూరు), అక్టోబర్ 12 : మండలంలోని అలుబాక హెల్త్ సబ్ సెంటర్లో కాఫేడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 60 మంది గర్భిణులకు పోషకాహార కిట్లను గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పూజరి ఆదిలక్ష్మి, సర్పంచ్ రాధ, కాఫేడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లూరురాజు, మండల కోఆర్డినేటర్ గొండ నుమంత్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KASANABOINA VENKATESHWARLU S/o Parvathalu (New Name) previously called KASANABOINA VENKANNA S/o Parvathalu (Old Name) and Residing at # 3-114/7, Beerappa Nagar, Thorrur, Mdl: Thorrur, Dist. Mahabubabad, T.S., India and solemnly declare.

VEHICLES FOR SALE

★AP24TA 6895 2011 EICHER 11.10 FBT Auction Date: 14-10-2023, Place: Shriram Auto Mall, India Ltd., Warangal. Cont: SHRIRAM FINANCE LIMITED, H.No. 15-1-237, 2nd Floor, Opp: LB College, Mulugu Road. Cell: 9849981545.
NTW-00

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఆటోలో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

నిజాయితీని చాటుకున్న డ్రైవర్‌ను అభినందించిన ఎస్సై లలిత

కాజీపేట, అక్టోబర్ 12 : ఆటోలో ప్రయాణించిన ఓ మహిళా ప్రయాణికురాలు మరిచిపోయిన నగలు, విలువైన వస్తువుల బ్యాగును తిరిగి ఆటో డ్రైవర్ బాధితురాలుకు పోలీసుల సమక్షంతో అప్పగించి నిజాయితీని చాటుకున్న సంఘటన కాజీపేట పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కాజీపేట ఎస్సై లలిత తెలిపిన ప్రకారం.. పట్టణంలోని ట్రైసిటీ ఆటో యూనియన్‌కు చెందిన ఆటో డ్రైవర్ అరూరి రవీందర్ హనుమకొండ నుంచి కాజీపేటకు వస్తున్నాడు. బాపూజీనగర్‌కు చెందన ప్రయాణికురాలు మహ్మద్ షైనాజ్ హనుమకొండలో బుధవారం రాత్రి ఆటో ఎక్కి కాజీపేట చౌరస్తాలో తనకు సంబంధించిన విలువైన వస్తువులు ఉన్న బ్యాగును మరిచి దిగి వెళ్లిపోయింది. ఆటో డ్రైవర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లి వెనుకకు చూడడంతో బ్యాగు కనిపించినట్లు తెలిపారు. ఆ బ్యాగును తెరిచి చూడగా అందులో నాలుగు తులాల బంగారు వస్తువులు, విలువైన సెల్‌ఫోన్, 4ఏటీఎం కార్డులు, ఆధార్‌కార్డు తదితర వస్తువులు ఉన్నట్లు తెలిపారు. వెంటనే ఆటో డ్రైవర్ రవీందర్ ఆ ఆటో యూనియన్ అధ్యక్షుడు ముచ్చు భిక్షపతి, కోశాధికారి వెంకన్న తదితర ఆటో డ్రైవర్లతో కలిసిన స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై లలిత తెలిపారు. ఆ బ్యాగులో ఉన్న సమాచారంతో సదరు బాధితురాలును పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఆటోలో మరిచి పోయిన బంగారు నగలు, తదితర వస్తువులను తిరిగి అప్పగించినట్లు తెలిపారు. బ్యాగును తిరిగి బాధితురాలుకు నిజాయితీగా అప్పగించినందుకు ఎస్సై లలిత ఆటో డ్రైవర్‌ను అభినందించారు. ఆటో డ్రైవర్లు బండి రాంచందర్, సందెల పైడిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు సోని, పర్వీన్ తదితరులు ఉన్నారు.

బ్యాగును బాధితురాలుకు అప్పగిస్తున్న ఎస్సై లలిత

మానసిక వేదనతో ఒకరి ఆత్మహత్య

దామెర, అక్టోబర్ 12 : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన ప్రకారం... గ్రామానికి చెందిన ఇజ్జగిరి సతీశ్ (36) దామెర తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతనికి భార్య లిఖిత, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రోజు మాదిరిగానే బుధవారం కార్యాలయంలో విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్నాడు. రాత్రి ఏడుగంటల సమయంలో గేదె పొలుపితుకుతుండగా భార్య లిఖిత, తల్లి లక్ష్మి గొడవపడ్డారు. వీరిని ఎంతసేపూ సముదాయించినా ఫలితం లేకపోవడంతో సతీశ్ మానసికంగా కృంగిపోయాడు. గొడవ కారణంగా భార్య లిఖిత ఇంటి సమీపంలో ఉండే రవీందర్ ఇంట్లో నిద్రించేందుకు వెళ్లింది. తండ్రి మల్లేశ్, తల్లి లక్ష్మి సొంత ఇంట్లోనే నిద్రించగా సతీశ్ పిల్లలతో తన గదిలో నిద్రించాడు. గురువారం తెల్లవారు జామున సతీశ్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సతీశ్ (ఫైల్)

వ్యాపారి ఖాతా నుంచి రూ.40వేలు మాయం

కాజీపేట, అక్టోబర్ 12 : సైబర్ నేరగాళ్లు కాజీపేట పట్టణం సోమిడికి చెందిన ఓ వ్యాపారి బ్యాంక్ ఖాతా నుంచి రూ.40వేల నగదును బుధవారం మాయం చేశారు. దీంతో బాధితుడు ఆందోళనకు గురై వెంటనే కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సోమిడికి చెందిన ఓ యువకుడు వ్యవసాయంతోపాటు వ్యాపారం చేస్తున్నాడు. తన వ్యక్తిగత అవరాల నిమిత్తం స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తున్నాడు. ఫోన్‌లో ఎటువంటి యాప్‌లను ఉపయోగించనప్పటికీ రూ.40వేలు తన ఖాతా నుంచి డ్రా అయినట్లు తెలుపడంతో పోలీసులు కంగుతిన్నారు. వెంటనే బాధితుడు సంబంధిత బ్యాంక్ ఖాతాను బ్లాక్ చేయించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, అక్టోబర్ 12 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖిలావరంగల్‌లో చోటుచేసుకున్నట్లు మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ టీ సురేశ్ తెలిపారు. వరంగల్ ఎల్బీనగర్‌కు చెందిన రామ అశోక్ (35) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులకుతోడు కుటుంబ కలహాలతో అతని భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి రాతికోటపై చెప్పులు, పర్సు పెట్టి అగడ్త చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం మిల్స్‌కాలనీపోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నల్లబెల్లం, పటిక పట్టివేత

గిర్మాజీపేట, అక్టోబర్ 12 : ఐదు క్వింటాళ్ల నల్లబెల్లం, 18కేజీల పటికను గురువారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని శనిగపురం కస్సాతండాకు చెందిన బానోత్ రంగి నల్లబెల్లం, పటికను తీసుకెళ్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ముడి సరుకును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని విచారణ నిమిత్తం మట్టెవాడ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు ఏసీపీ వివరించారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది బాబూలాల్, కే వంశీకృష్ణ పాల్గొన్నారు.

'ఉపాధి' నిధుల దుర్వినియోగం రికవరీకి ఆదేశం

నర్సంపేట రూరల్, అక్టోబర్12 : ఉపాధి హామీ నిధులు దుర్వినియోగమైనట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడైంది. సంబంధిత ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోల నుంచి రూ.43,724లను అధికారులు రికవరీకి ఆదేశించారు. వివరాల్లోకి వెళితే... మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సంపేట మండల వ్యాప్తంగా 27గ్రామాల్లో చేసిన పనులు, నిధులపై బుధవారం ఉదయం 10.00గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ప్రజావేదికకు ముఖ్యఅతిథిగా డీఆర్డీవో సంపత్‌రావు హాజరై గ్రామాల వారీగా జరిగిన పనులపై సమీక్షించారు. తొలుత గ్రామాల వారీగా జరిగిన పనులు, నిధుల సద్వినియోగంపై చర్చించారు. గ్రామాల వారీగా జరిగిన పనుల్లో పలు అక్రమాలను నిగ్గు తేల్చారు.

రూ.43,724లు రికవరీకి ఆదేశం....

సామాజిక తనిఖీ ప్రజావేదికలో డీఆర్డీవో సంపత్‌రావు దుర్వినియోగమైన ఉపాధి నిధులను వెంటనే రికవరీకి ఆదేశించారు. గ్రామాల వారీగా... మండలంలోని గురిజాలలో పంచాయతీ కార్యదర్శి రూ.500లు, టీఏ రూ.2,250లు, ఇతరులు రూ.16,137లు మొత్తం రూ.18,887లు, ముత్యాలమ్మతండాలో పంచాయతీ కార్యదర్శి రూ.3,470లు, టీఏ రూ.2వేలు, ఏపీవో రూ.వెయ్యి మొత్తం రూ.6,470లు, రాజుపేటలో పంచాయతీ కార్యదర్శి రూ.2వేలు, టీఏ రూ.2వేలు, మొత్తం రూ.4వేలు, మాధన్నపేటలో పంచాయతీ కార్యదర్శి రూ.170లు, టీఏ రూ.5,194, ఇతరులు రూ.2,164లు మొత్తం రూ.7,528లు, రాజపల్లిలో ఇతరులు రూ.1,404లు, మొత్తం రూ.1404లు, ఇటుకాలపల్లిలో టీఏ రూ.1,760లు, మొత్తం రూ.1,760లు, కమ్మపల్లిలో పంచాయతీ కార్యదర్శి రూ.1,675లు, మొత్తం రూ.1,675లు, భోజ్యనాయక్‌తండాలో టీఏ రూ.వెయ్యి, మొత్తం రూ.వెయ్యి, ఆకులతండాలో టీఏ రూ.వెయ్యి, మొత్తం రూ.వెయ్యి డీఆర్డీవో సంపత్‌రావు బుధవారం రాత్రి రికవరీకి ఆదేశించారు. మండలంలో మొత్తం పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ.7,815లు, టీఏల నుంచి రూ.15,204లు, ఏపీవో రూ.వెయ్యి, ఇతరుల నుంచి రూ.19,705లు కలిపి మొత్తం రూ.43,724లను రికవరీకి ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట ఏపీడీ సాయిచరణ్, డీవీసీ పద్మనాభరెడ్డి, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ఏపీవో ఫాతిమామేరీ, ఈసీ అరుణ్‌కుమార్, ఎస్సార్పీలు, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.